APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 247 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, ఆగస్టు 7, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# ప్రతిపక్షనేతగా కూడా.. జగన్ అనర్హుడు

- ప్రజలే అలా తీర్పు ఇచ్చినా బుద్ధి మారలేదు
- ప్రతిపక్ష హోదా, భారీగా భద్రత కావాలనుకోవడం తగదు
- గతంలో కాల్వలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



జలవనరుల శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. నీటి వనరుల వినియోగం,ప్రాజెక్టుల తీరుపై సమీక్షించారు. ఇందులో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు జి. సాయిప్రసాద్, ఎవి రాజమౌళి, ఎం. వెంకటేశ్వరరావు, సిఇలు, ఎస్ఇలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా కూడా ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అర్హత లేదని ప్రజలు ప్రజా తీర్పు ఇచ్చారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు.

అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్)

7

# రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు

**యూట్యూబ్ సీఈవో తో చర్చించినట్లు సిఎం వెల్లడి**



**అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

ప్రపంచస్థాయి టెక్ దిగ్గజ సంస్థలను, పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకుని రావడమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఆయన యూట్యూబ్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. రాష్ట్రంలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటుపై వారితో చర్చించినట్లు చంద్రబాబు 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. వారిద్దరితోనూ ఆన్‌లైన్ వేదికగా భేటీ కావడం ఆనందంగా ఉందని సీఎం పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లను ప్రోత్సహించేందుకు స్థానిక భాగస్వాముల సహకారంతో ఈ అకాడమీ ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయబోయే మీడియా సిటీకి సాంకేతిక సహకారం అందించే అవకాశాలపైనా వారితో చర్చించినట్లు పేర్కొన్నారు.

# మాజీ సిఎంకు తగిన భద్రత ఇచ్చాం

**జగన్ కోరుకున్నట్లుగా సిఎంలకిచ్చే భద్రత అసాధ్యం**
**పులివెందుల నుంచి కూడా భారీగా వినతులు**
**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

**అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

మాజీ సీఎం జగన్‌కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బార్‌కు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు. తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. 980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు.



అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్‌కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేక పోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా?' అని నిలదీశారు.

# జడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావమా

**జగన్ తీరుపై మంత్రి లోకేశ్ విమర్శలు**

**అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**



మాజీ సీఎం జగన్‌కు జడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా అభద్రతాభావం ఎందుకు అని మంత్రి నారా లోకేశ్ ప్రశ్నించారు. జగన్‌కు ప్రస్తుతం 58 మందితో భద్రత ఉందని లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. జగన్ భద్రతలో రెండు ఎస్కార్ట్ బృందాలు.. 10 మంది సాయుధ గార్డులతో భద్రత.. కాన్వాయ్‌లో రెండు అత్యాధునిక ల్యాండ్ క్రూజర్ బు÷-లలెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయని వివరించారు. ఇవి సరిపోక.. ఇంకా 986 మంది భద్రత ఎందుకు అడుతున్నారని లోకేశ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు ఉన్న జడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కుదించడాన్ని సవాలు చేస్తూ మాజీ సీఎం జగన్ హైకోర్టులో సోమవారం వ్యాజ్యం దాఖలు చేసిన నేపథ్యంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.



# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్

పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు

తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు

ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

6

# తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# జిఎస్టీతో చేనేతకు ఉరి !

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 7ని జాతీయ చేనేత దినోత్సవంగా జరుపుకుంటారు. చేనేత కార్మికుల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి, చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రంగంలో ఎక్కువ మంది నేత కార్మికులు మహిళలే కాబట్టి, వారికి మద్దతు,కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ రోజు ఒక ముఖ్యమైన అవకాశం. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015 ఆగస్టు 7న ప్రధాని నరేంద్ర మోదీ చెన్నైలో ప్రారంభించారు. 1905లో ఇదే రోజున కోల్‌కతాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైన నాటి జ్ఞాపకార్థం ఈ దినోత్సవాన్ని పాటించడం దీనివెనుక ఉద్దేశం. అలాగే, చేనేత ఉత్పత్తుల నాణ్యతను నిర్ధారించడానికి, 'ఇండియా హ్యాండ్లూమ్ ముద్ర' 2015లో ఈ రోజున ప్రవేశపెట్టబడింది. భారతీయ చేనేత కార్మికుల ఆదాయాన్ని పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. జాతీయ చేనేత దినోత్సవం సవాళ్లను ఎదుర్కొనే చేనేత నేత కార్మికులకు మద్దతు ఇవ్వడానికి పౌరులందరినీ కలిసి పనిచేయాలని ప్రోత్సహిస్తుంది. 1905లో కలకత్తాలో బాలగంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ నాయకత్వంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనే చారిత్రాత్మక పిలుపుని కూడా జాతీయ చేనేత దినోత్సవం గుర్తు చేస్తుంది. జాతీయ చేనేత దినోత్సవాన్ని తొలిసారిగా 2015లో ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అతి ముఖ్యమైన తిరుగుబాటు. చేనేత కార్మికులు చేతితో బట్టలు నేస్తారు.ఒక చీర నేయాలంటే ఒక నేత కుటుంబం మొత్తం నెలల తరబడి శ్రమించాల్సి వస్తుంది. చేనేత కార్మికులు కష్టపడి పనిచేసినా వారికి తగిన ప్రతిఫలం లేక ప్రాధాన్యత ఇవ్వలేదు.అందుకే చేనేత పరిశ్రమ కుళ్లిపోయే స్థితికి చేరుకుంది. భారతదేశంలో ఉపయోగించే వస్త్రాల్లో 15శాతం మాత్రమే చేనేత వస్త్రాలు. అటువంటి పరిస్థితిలో, నేత కార్మికులకు ప్రాముఖ్యత, ప్రతిఫలాన్ని అందించడానికి భారత ప్రభుత్వం 2015 నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. వ్యవసాయం తర్వాత, చేనేత పరిశ్రమ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. 70శాతం భారతీయ మహిళలు నేత కార్మికులుగా తమ సేవలను అందిస్తున్నారు; కాబట్టి ఈ రంగం ఉపాధికి అతిపెద్ద చిహ్నంగా మారుతోంది. జాతీయచేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని చేనేతపై జిఎస్టీ ఎత్తేయాలన్న డిమాండ్ వస్తోంది. జిఎస్టీ వాయింపులను కేంద్రం సవరించేదాకా చర్చించాల్సిన సమయమిది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కళ్లు తెరిచే వరకు అన్ని సందర్భాల్లోనూ చర్చించాలి. అలాగే లోక్‌సభలో సభ్యులు అన్నింటిని మించి ఇదే పెద్ద సమస్యగా చర్చకు తెరలేపాలి. జిఎస్టీ అనే పీడనుంచి ప్రజలను బయట పడేసేందుకు ఎన్‌డిఎ పక్షాలతో పాటు, ఇండియా కూటమి నేతలు కూడా పోరాడాల్సిన సమయమిది. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను జిఎస్‌టి తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జీఎస్టీ రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించా లంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేస్తున్నారు. జీఎస్టీ తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయం లో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు తఓణం కౌన్సిల్ సమావేశానికి డిమాండ్ చేయాలి. ఇకపోతే మరో వాత చేనేతపై పడుతోంది. చేనేతపై జీఎస్టీ అనాలోచిత నిర్ణయంగానే చెప్పాలి. చేనేతను ప్రోత్సహించా ల్సిన సమయంలో జిఎస్టీ వేయడం వల్ల కార్మికులకు ఉపాధి కష్టంగా మారింది. మోదీ సర్కార్ నేతన్నల కడుపుకొడుతోందని వారు మండిపడ్డారు. టెక్స్‌టైల్, చేనేత రంగాలపై కేంద్రం నిరాసక్తత చూపుతోందని తప్పుబట్టారు. జౌళి రంగానికి, చేనేత కార్మికులకు బీజేపీ సర్కార్ పైసా సాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. చేనేత, జౌళి రంగాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గతంలో తెలంగాణ మంత్రిగా కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, టెక్స్‌టైల్‌పై జీఎస్టీ తగ్గించాలని నేతన్నలు కూడా కోరుతున్నారు. చేనేత, జౌళి రంగాల సమస్యలపై పార్లమెంట్‌లో నిలదీయాల్సి ఉంది. దీనిపై పడుతున్న భారాన్ని చర్చించాలి. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తోన్న రంగం ఏదైనా ఉందంటే అది కేవలం టెక్స్ టైల్ రంగమని చెప్పుకోవాలి. దేశంలో టెక్స్ టైల్, చేనేత రంగాలకు ప్రోత్సాహం కల్పించాల్సిన అసవరం గుర్తించాలి. శుష్క వాగ్దానాలు,రిక్త హస్తాలు అన్నట్టుగా వ్యవహరిస్తున్న మోడీ సర్కార్... తెలంగాణ నేతన్నల కడుపు కొడుతోందని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. తెలంగాణ టెక్స్ టైల్ రంగానికి సాయం చేశామంటూ ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులు చెప్పేవన్నీ అబద్దాలన్నారు. రాష్ట్ర టెక్స్ టైల్, చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం నయాపైసా అదనపు సాయం చేయలేదని గతంలో కేటీఆర్ ఆరోపించారు. దేశంలోని ఎన్నో రంగాలను చేసినట్టుగానే టెక్స్ టైల్, చేనేత రంగాలను మోడీ నిర్వీర్యం చేశారన్నారు. అందుకే చేనేతపైన జీఎస్టీ వంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగాహ్యాండ్లూమ్ క్లస్టర్ లను ఏర్పాటు చేయాల్సిన అసవరం ఉంది. చేనేత పైన జిఎస్టీ రద్దు చేయాలి లేదా టెక్స్ టైల్స్ పైన జీఎస్టీ తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశంలోని చేనేత కార్మికులపై కేంద్రానికి ప్రేమ ఉంటే ఈ అగస్టు 7తేదిన జరిగే జాతీయ చేనేత దినోత్సవం నాటికి టెక్స్ టైల్స్, చేనేత రంగంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ముగ్గురు తేజో మూర్తులు !







### తెలంగాణ విముక్తికి చేయూత
### జయశంకర్, సుష్మా స్వరాజ్, గద్దర్‌ల విడదీయలేని పాత్ర

**హైదరాబాద్,అగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్ధంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గురికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక..తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్ధనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్ధనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి..కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమ సూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని.. దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉద్యమసూరీడు. మనతో ఉంటూనే.. మనకు అందనంత దూరంలో కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు.పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్ధాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది. కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలలు గన్న భావుకుడు. ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ ఆయన్ని వెర్రిగా అభిమానించారు. విప్లకారుడే అయినా...ప్రజలంతా బాగుపడాలన్న సమవర్తి ఆయన. ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది. ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒకరితో పంచుకునే స్వభావం ఆయనది. పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ, గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనుల కోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా గతేడాది మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్ధనౌక తుదిపోరాటం చేయకుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీ గొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి నిరతంరం పోరాడిన యోధుడు ఆయన. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన గద్దర్ అనన్య సామాన్యుడు. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవిడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తన సహజసిద్ధ పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను,పోరాట పటిమను మేల్కొలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాటలేని కార్యక్రమం ఉండేది కాదు. అంతలా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా దగా పడ్డదని, దొరల చేతుల్లో బందీ అయ్యిందని ఆవేదన చెందుతూనే కన్నుమూశారు.

# విమర్శలను పట్టించుకోని బిఆర్ఎస్

### కాంగ్రెస్ లక్ష్యంగా ఎదురుదాడితో ముందుకు

**హైదరాబాద్,అగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

మొన్నటి బడ్జెట్ కేటాయింపుల తరవాత బిజెపి నేతలు అభాసు పాలయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగినా అది పెద్దగా పేలలేదు. కేంద్రం నుంచి ఎలాంటి పనులు చేయించలేకపోతున్నారన్న విమర్శలను బిజెపి నేతలు ఎదుర్కొంటున్నారు. రహదారుల విస్తరణ కావచ్చు, జిఎస్టీ కావచ్చు.. నిధుల కేటాయింపు కావచ్చు..పలు అంశాలపై బిజెపి మౌనంగా ఉంటోంది. దీనిని కప్పి పుచ్చుకునేందుకు అడపాదడపా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. అయితే వాటిని కాంగ్రెస్ కూడా తిప్పికొడుతోంది. కేంద్రం నుంచి ఎలాంటి కేటాయింపులు లేకపోవడంపై అసెంబ్లీ తీర్మానం కూడా ఆమోదించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇప్పుడు బిఆర్ఎస్ ఇంటాబయటా పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. ఎమ్మెల్యేల చేరిక, రుణమాఫీ మొదలు ఆరు గ్యారెంటీలపై గట్టిగా పోరాటానికి దిగుతోంది. పోరాడితే పోయేదేమీ లేదన్న భావనలో బిఆర్ఎస్ ఉంది. అనేక అవినీతి అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కమిషన్ విచారణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతోంది. అందుకే బిఆర్ఎస్ ఎదురుదాడిని ఎంచుకుంది. అసెంబ్లీలో అయినా బయట అయినా తెలంగాణలో అధికార పార్టీపై విరుచుకుపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం, సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం, కేసీఆర్ ఫీల్డ్‌లోకి వచ్చేందుకు తటపటాయించడం, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ మారడం వంటి ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా బీఆర్ఎస్ .. కాంగ్రెస్ పై పోరాటంలో వెనక్కి తగ్గడంలేదు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎంత మంది చెబుతున్నా.. ఆ పార్టీ మాత్రం.. పూర్వ వైభవం సాధిస్తామన్న నమ్మకంతోనే ఉంది. క్యాడర్ కు ధైర్యం కల్పిస్తున్నారు. భవిష్యత్ తమదేనని బీఆర్ఎస్ పని అయిపోలేదని చాటేలా చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై రకరకాల కారణాలతో బీఆర్ఎస్ విరుచుకుపడుతోంది. ఆరు గ్యారంటీల అమలు దగ్గర నుంచి రుణమాఫీ వరకూ... శాంతి భద్రతల నుంచి పెట్టుబడుల వరకూ ప్రతి విషయంలోనూ సందు దొరికితే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. కానీ తామే ప్రధాన ప్రతిపక్షమని..దానికి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, సీట్లే సాక్ష్యమని వాదిస్తున్నారు. రోడ్డు ఎక్కి పోరాడిన సందర్భాలు కల్పించుకుంటున్నారు. పోరాటాల విషయంలో బీజేపీ వెనుకబడిపోవడం ఆ పార్టీ క్యాడర్ కూడా ఆశ్చర్యపోతోంది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని బీఆర్ఎస్ గురించి వమర్శలు మాత్రం చేస్తున్నారు. అయితే బీజేపీలో అంతర్గత పోరాటాల వల్ల.. పార్టీ ముఖ్య నేతల మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే పార్టీ నిస్తేజంగా మారిందని అనే వారు ఎక్కువగా ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. వీకెండ్స్ లో తప్ప పార్టీ కార్యక్రమాలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈటల రాజేందర్ చొరవ తీసుకుని బాధ్యత తీసుకుంటే చాలా మంది సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరో వైపు బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా, పొత్తులు ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. అందులో ఎంత నిజముందో ఆ రెండు పార్టీల ముఖ్య నేతలకే తెలియాలి. కానీ ఆ ప్రచారం మాత్రం గట్టిగా సాగాలని వారు కోరుకుంటున్నారు. అందుకే విలీనం, పొత్తుల వార్తల్ని ఖండించడం లేదు. అసలు స్పందించడం లేదు. ఇలా ప్రచారం జరగడంతో బీజేపీ క్యాడర్ లో గందరగోళం ఏర్పడుతోంది. అలాంటి పరిస్థితే వస్తే.. ఎవరు ఎవరి మీద స్వారీ చేస్తారోనని కంగారు పడుతున్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్


People's Motivation

బుధవారం । ఆగస్టు । 7 । 2024



# చేతులతోనే ఎన్నో అద్భుతాలు సృష్టించే నేతన్నకు..



**చేనేత దినోత్సవం శుభాకాంక్షలు..**

**గతంలో పల్లెల్లో మగ్గం చప్పులు.. ఇప్పుడు కనుమరుగు**

**ఉమ్మడి తూర్పు జిల్లాలో 52 చేనేత సహకార సంఘాలు**

**పని కల్పించలేక మూతబడ్డ కొన్ని సంఘాలు**

**రాయితీలు కోల్పోయిన చేనేత కార్మికులు**

**పూర్వ వైభవం రావాలి... ఆప్కో పునర్దించాలి**

మన జిల్లా తూర్పుగోదావరి జిల్లా గత కొన్ని సంవత్సరాల క్రితం పల్లెటూరులో నిత్యం ఉదయం నుండి రాత్రి వరకు మగ్గం చప్పులతో కలకలాడుతూ జీవనం గడిపేవారు. ఆ రోజుల్లో కరెంటు లేదు కిరోసిన్ దీపాలతో జీవనం గడిపేవారు అయినప్పటికీ అదే ఆనందంతో ప్రతి ఒక్కరూ గడిపేవారు మన జిల్లాలో చేనేత కార్మికులు ప్రతి ఒక్కరు చేనేత సహకార సంఘాలకు నేత నేసేవారు మాస్టార్ వివర్ ఎవరు లేరు ఇప్పుడు ఆ చేనేత సంఘాలు మూతపడ్డాయి ఎన్ని అనగా చాలావరకు మన జిల్లాలో ఉన్న మొత్తం చేనేత సహకార సంఘాల ఊరి పేర్లు అంగర, కే జగన్నాథపురం, దుర్గాడ, చేబ్రోలు, కాజులూరు, ఇంజురం, ఉప్పాడ, కొత్తపల్లి, దుల్ల , మురారి, డి టి రాజపురం, డి పోలవరం, వీరవరం, గొల్లప్రోలు, మురమండ, ఏడిద, గొల్లప్రోలు, చందుర్తి, పెద్దాపురం, పెద్దపూడి, హసీనాబాద్, కాతేరు, పెద్దాపురం, పాసర్లపూడి , తాడిపత్తి, పులగుర్త, తమ్మవరం, నేలటూరు, నల్లూరు, పెనుమల్లు, రంగాపురం, బండారులంక, మోరి, ముమ్మిడివరం, మండపేట ,పందలపాక , రాయవరం, కాజులూరు . ఆదివారిపేట, శివల దంగేరు, విలసవిల్లి, పుల్లేటికూరు, నేదునూరు, అద్దంపల్లి ఇలా చెప్పుకుంటూ పోతే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒకప్పుడు గ్రామాల్లో చేనేత మగ్గం చెప్పులు కళకళలాడుతూ ఉండేది. అవి ప్రస్తుతం కనుమరుగయ్యాయి దాని కారణం వస్త్ర తయారీలో విధానం మార్పు ప్రభుత్వాలు వచ్చినప్పటికీ చేనేత పరిశ్రమను ఏనాడు సరైన సహకారం అందువలేదు. గతంలో ఆప్కో సంస్థ ద్వారా సొసైటీలో తయారైన వస్త్రాలను ఖరీదు చేసి ఆప్కో షోరూమ్ ద్వారా అమ్మేవారు. దానిద్వారా కొన్ని వేల మందికి ఉపాధి కల్పించేవారు. భారతదేశంలో వరి పంట తర్వాత రెండవది చేనేత ఒక పూట తిండి లేకపోయినా పర్వాలేదు కానీ వస్త్రం లేకపోతే మహిళలు పురుషులు బయటికి రారు!! ఒంటికి వస్త్రం అంత అవసరం!!! అటువంటి పరిశ్రమను ఈనాడు అట్టడుగు కి తొక్కి ప్రభుత్వాలు పారేశాయి!!! కేంద్రం గవర్నమెంట్ వచ్చింది పట్టు నూలుపై జిఎస్టి విధించింది ఎందుకు!!! అంతంతమాత్రంగా ఉన్న ఈ చేనేత పరిశ్రమ ఏ పాపం చేసింది!!! సరైన పని లేక కొంతమంది పట్టణాలకు వలసలు వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది!!! అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం లో పనిచేసిన చేనేత జౌళి శాఖ మంత్రి జి వెంకటస్వామి 1400 కోట్లు రూపాయలతో మన చేనేత పరిశ్రమకు కేటాయించిన ఘనత ఆయనదే!!! తర్వాత అంత ఘనత ఏ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్థానం చేనేత పరిశ్రమకు ఇవ్వలేదు. ఆయన అసలు చేనేత కార్మికుడు కాదు!!! కానీ ఈ పరిశ్రమ కోసం కష్టపడి తెలుసుకొని పూర్వవైభవం తీసుకురావాలని ఉద్దేశంతో ఆనాడు కేటాయించారు నిధులు!!! తర్వాత ప్రభుత్వం చేనేత పరిశ్రమను పట్టించుకోలేదు జిఎస్టి బాదుడు!!! రాష్ట్ర ప్రభుత్వాలు వస్తున్నాయి చేనేత సహకార సంఘాల మీద ఎప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టలేదు!!! ఈనాడు ఈ పరిశ్రమ మాస్టర్ వివర్ చేతిలోకి పూర్తిగా వెళ్లిపోయింది!!! ప్రస్తుతం చేనేత కార్మికులు నూటికి 10 శాతం చేనేతపై ఆధారపడి ఉన్నారు!! పూర్వకాలం నుండి చూసుకుంటే గతంలో కొన్ని చేనేత సొసైటీలో తుమాళ్లు, లుంగీలు, దుప్పట్లు, నవారు, దోమతెరలు ,డ్రెస్ మెటీరియల్ ,ఖద్దరు సట్టింగ్, 60 నెంబర్, 40 నెంబర్, 20 నెంబర్, 80 నెంబర్, 100 నెంబర్ పడుగు పేకలతో వస్త్రాలను తయారు చేసేవారు, ఆ రోజుల్లో చేనేత కార్మికులకు శారీరక శ్రమ ఉండేది, ఉదయం ఐదు గంటలకు లెగిసి కాల కృత్యాలు తీర్చుకొని పడుగు చేసుకుని వచ్చేవారు, దాని ద్వారా పది కిలోమీటర్ల శారీరక శ్రమ ఉండేది ఆ రోజుల్లో ఏ జబ్బులు లేవు!!! ఒక గ్రామానికి వస్త్ర తయారీలో గుర్తింపు ఉండేది! ఉప్పాడ అనగానే అందమైన నెమలి చీరలు డాల్డా బుటా ఫ్లైట్ అంచు ఇలా రకరకాలుగా గుర్తింపు ఉండేది, అంగర సొసైటీకి జాకార్డ్ మిషన్ తో తయారు చేసిన చీరలు ప్రసిద్ధి, కోనసీమ జిల్లాలో డ్రెస్ మెటీరియల్ ప్రసిద్ధి, కొన్ని చేనేత సహకార సంఘాలలో లుంగీలు టవల్స్ దుప్పట్లు మొదలైనవి. ఒక్కో సొసైటీ ఒక వస్త్రానికి మంచి గుర్తింపు ఉండేది. ఆఫ్కో పరిశ్రమ కళకళలాడుతూ ఇప్పుడు చీరల రకరకాల రంగులలో మంచి మంచి డిజైన్లతో చేనేత సహకార సంఘాల్లో నిత్యం వస్త్రాలతో నిండిపోయి చేనేత కార్మికులు సంతోషంగా ఆనందంగా పిల్లలతో గడిపేవారు!!! ఒక చేనేత కార్మికుడు సహకార సంఘానికి వస్త్రాలు తయారుచేస్తే అతనికి సంఘం ద్వారా ఇన్సూరెన్స్ ,త్రీప్తి ఫండ్, మరియు లాభాలు వచ్చిన ఆదాయంలో నగదు దానికి తోడు చేనేత సహకార సంఘంలో నేతలు నేసే కార్మికుల పిల్లలు చదువుకుంటే స్కాలర్షిప్ ఇచ్చేవారు. ఇన్ని రకాలుగా ఆదాయం పొందేవారు ఇప్పుడు ఏమైంది ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి. అసలు రాజకీయ నాయకులు ఉన్నత అధికారులు మేధావులు అందరూ ఉదయం లేస్తే రాత్రి పడుకుని లెగిసే వరకు వారు ఒంటి మీద ఉన్న వస్త్రం ఏమిటది... చేనేత వస్త్రము కావచ్చు లేక పవర్ లూమ్ వస్త్రం కావచ్చు మహిళలైనా ఎవరైనా ఒక్కసారి ఈ పరిశ్రమ మీద దృష్టి పెట్టండి వస్త్రము లేనిదే మనం బ్రతకలేం. స్నానం చేస్తే కావాలి టవలు! ఒళ్ళు కప్పుకోవడానికి కావాలి చీర! మగవాడు బయటకు వెళ్తే కావాలి ఫ్యాంటు షర్టు! ఇంట్లో ఉంటే కావాలి లుంగీ! ఎవరైనా సరే సామాన్య మానవుడి నుండి దేశ అధ్యక్షుల వరకు వస్త్రము లేనిదే జీవనం లేదు!!! సృష్టిలో భగవంతుడు కూడా కప్పుకుని ఉండేవారు వస్త్రం. ఆ వస్త్రం ఎవరిది చేనేత కార్మికుల సృష్టించినది మర్చిపోవద్దు!!! చేనేత కార్మికుడు ఒక చేత్తో పలక ఒక చేత్తో కుచ్చుతాడు లాగుతూ నడుము వరకు గుంటలో ఉండి రెండు కాళ్లు చప్పాలపై తొక్కుతూ తన శరీరాన్ని బలంగా ఉపయోగించి తయారుచేస్తాడు వస్త్రాన్ని, చేనేత కార్మికుడు బ్రతికి ఉండగా సగం గొయ్యి పోయాక పూర్తి గొయ్యి అంటారు పెద్దలు ఇది సత్యం!!! ఆ రోజుల్లో సినిమాలో రచయితలు చేనేత చీరలు మీద ఎన్నో రకాలుగా పాటలు రాశారు. ఏమి సాధించాం అంతర్జాతీయ చేనేత దినోత్సవం అని చెప్పుకుంటున్నాం చేనేత కార్మికులకు ప్రభుత్వాలు ఏం చేశాయి మనకు ప్రత్యేక రాయితీ ఏమైనా ఇచ్చారా చదువుకొని ఉన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక చట్టం చేశారా లేదు కదా ఎందుకింత ఆరాటం!!! విలువలతో కూడిన చేనేత దినోత్సవం చేసుకుందాం!!!! కొంతకాలానికి ఈ మగ్గం చెప్పులు పూర్తిగా కనుమరుగైపోతాయి అప్పుడు రాబోయే తరం వారికి ఈ చేనేత పరిశ్రమ తెలియదు మగ్గాన్ని ఎగ్జిబిషన్లో పెట్టి గతంలో వస్త్రా తయారీలో మగ్గాన్ని వాడేవారు అని చూసినవారికి చెబుతారు!! నిత్యం కళకళలాడుతూ ఉండే చేనేత పరిశ్రమ ఈనాడు గత్యంతరం లేక కొన్ని కుటుంబాలు ఈ పని మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. వచ్చిన ముడి సరుకులు వస్త్రంగా తయారు చేసే వాడే చేనేత కార్మికుడు ప్రభుత్వాలు ఇప్పటికైనా తెలుసుకోండి వరి పంట తర్వాత అతిపెద్ద రెండవ పరిశ్రమ చేనేత!!!! చేనేత పరిశ్రమను ప్రోత్సహిద్దాం. ఆఫ్కో సంస్థను పునర్దించాలి మూతపడ్డ చేనేత సహకార సంఘాలను తెరిపించాలి. సర్వేజనా సుఖినోభవంతు!!!

**కె. గోవింద్ రావు పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్**

## బియ్యం అక్రమ రవాణాపై దృష్టి

### కాకినాడ పోర్టు వద్ద చెక్ పోస్ట్

**అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

కాకినాడ పోర్టు కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమాలకు చెక్‌పెట్టడంపై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. ఎనిమిది విభాగాల పర్యవేక్షణలో చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసింది. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి ముంబయి రోడ్డులో చెక్ పోస్టును ఏర్పాటు చేయగా.. సోమవారం ఒక్కరోజే ఆరు లారీల్లో బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో కాకినాడ పోర్టు పీఎస్ వద్ద మరో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కాకినాడ పోర్టు మార్గంలో అన్ని లారీలూ తనిఖీ చేయాలని సూచించారు. ఇటీవల కాకినాడ పోర్టును పరిశీలించిన ఆయన.. అక్కడ బియ్యం అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించారు. రేషన్ మాఫియాకు కాకినాడ అడ్డాగా మారిందని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. కాకినాడ పోర్టు నుంచి ఇతర దేశాలకు రేషన్ సరుకులు వెళ్తున్నాయని మనోహర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## తహసిల్దారు వెంకటలక్ష్మిను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు




**పత్తికొండ, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండ మండలం తాసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటలక్ష్మి ను మంగళవారం ఏపీయూడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.ఎం.సాల్ రంగడు,గౌరవ అధ్యక్షులు ఏం రంగన్న. వి హనుమంతు. లక్ష్మీనారాయణ,మంజునాథ.మధుబాబు. మండల గౌరవ అధ్యక్షులు మధు గౌడు లు మరియు నాయకుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా విధులు నిర్వహిస్తామని ముఖ్యంగా పొలాలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించే విధంగా చేపడుతామని అన్నారు.మీడియా మిత్రులు మాకు అని విధాలుగా సహకరించాలని ఏదైనా తెలిసిన సమాచారాన్ని మాకు వెంటనే తెలియచేయాలని అన్నారు.అదేవిధంగా రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా విధులు నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు చక్రాల రాముడు.రాము,శిక్షావలి,సఫీ,జాఫర్.బద్రీనాథ్, నాగేశ్వరరావు,కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్లో అష్టావధానం




**దేవనకొండ, ఆగస్ట్ 06 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్ నందు అష్టావధానం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేణుగోపాల్ అధ్యక్షతన వహించారు. అష్టావధాన కార్యక్రమంలో పాల్గొన్న ఆముదాల మురళి విద్యార్థులను రంజింప చేశారు. ఈ అష్టావధాన కార్యక్రమంలో వృక్షకులుగా సవాప్ప ఈరన్న,దత్తపతిగా నల్లారెడ్డి, వర్ణనగా రమణామూర్తి, సమస్యగా వెంకటేశ్వర యాదవ్, వ్యక్తాక్షరిగా ఎస్ వి ప్రసాద్, ఆసుగా గోకినేని పరంధామయ్య, పురాణ పట్టణముగా సుధాకర్, అప్రస్తుత ప్రసంగముగా భాస్కర్, అవధానములో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈ అవధాన కార్యక్రమంలో కంద పద్యాలు,చంపకమాల పదాలతో ఇచ్చిన సమస్యలను అవధాని పూరించారు. అదేవిధంగా అప్రస్తుత ప్రసంగంలో చలోక్తులు వేసి అవధాని దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినప్పటికీ అవధాని ఏకాగ్రతతో తన అష్టావదానాన్ని కొనసాగించారు. ఇప్పటి సమాజంలో మమ్మీ డాడీ ల స్కూల్లు పెరిగిపోయి తెలుగు భాష అంతరించే ప్రమాదం ఏర్పడిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.ఇలాంటి పండితులు కవులు, కవి సమ్మేళనాలు అష్టావధానాలు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయటం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఏకాగ్రతతో కూడిన చదువులను కొనసాగిస్తారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు భాషా వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని చెప్పారు. అష్టావధానంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అష్టావధాని ఆముదాల మురళి గారికి కవుల వర్గానికి పాఠశాల కరస్పాండెంట్ పి. రఘునాథ్ ,బి ఉచ్చరప్ప పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు కవులకు దుశ్యాలవాలతో పూలదండలతో ఘనంగా సన్మానించారు.

## మతంపేరుతో ప్రజలు మధ్య చిచ్చు

హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్): భూ దందాలకు కేరాఫ్ బీజేపీ అని, కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ఉండి రాష్ట్రానికి ఒరగబెట్టింది ఏంటని పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది రాయి వేస్తే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఫైర్?అయ్యారు. గాంధీభవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. ‘తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందం అమెరికాలో పర్యటిస్తుంది. గత సర్కార్ కాకి లెక్కలతో కోట్ల రూపాయలను దోచుకుంది. గతంలో సీఎంగా అన్న కేసీఆర్ ఎప్పుడైనా పెట్టుబడుల కోసం విదేశీ పర్యటన చేశారా? స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో ఉపాధి. ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. బీజేపీ, మోదీ రాష్ట్రానికి చేసింది ఏమి లేదు. కేంద్రం పదేండ్లు ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. ధర్మంపేరుతో బీజేపీ నేతలు భూ కుంభకోణాలు చేస్తున్నారు. రక్షణ భూములను కొట్టేశారు. స్కిల్ యూనివర్సిటీ పేరుతో భూదందా చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపణలు చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# నూతన తహసీల్దార్ భారతిని సన్మానించిన టిడిపి నాయకులు





**ప్యాపిలి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలంనకు విచ్చేసిన నూతన తాసిల్దార్ భారతి 2021 వ సంవత్సరం మొట్టమొదటిగా కర్నూలు జిల్లా పగిడ్యాల మండలంలో చార్జ్ తీసుకుని ఆ తర్వాత ఎన్నికల ముందర అనంతపురం జిల్లాగుత్తి తాసిల్దార్ గా బాధ్యతలు నిర్వహించి ఇప్పుడు ప్యాపిలి మండలంకు వచ్చిన తాసిల్దార్ భారతిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర రావు యాదవ్, ప్రభాకర్ రెడ్డి, తొప్పేల శ్రీనివాసుల,ఛంద్రపల్లి వెంకట రమణ ఆచారి,ఆర్ ఈ నాగరాజు ,బోయించేర్వు పల్లి కృష్ణయ్య, రామోహన్ యాదవ్,గండికోట రామాంజినేయులు, మామిళ్ళపల్లి మోహన్ ,రమేష్ గౌడ్, కొంగనపల్లి మధు, కొమ్మెమర్రి వెంకట రాముడు, ప్రకాష్, కౌలుపల్లి శివారెడ్డి,రమేష్, కోదండరాం సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కారం సీడీపీఓ : శంషాద్ బేగం





**ప్యాపిలి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిధిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు జలదుర్గం గ్రామం నందు క్లస్టర్ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు అందరూ చాలా ఘనంగా ర్యాలీ తో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ శంషాద్ బేగం మాట్లాడుతూ మండల పరిధిలోని స్వయం సహాయక సంఘాల సమావేశాలు, అంగన్వాడి కేంద్రాలు, గర్భిణీ, బాలింతల హెరీమ్ విజిట్ చేసి తల్లిపాలు ప్రాముఖ్యత గురించి జలదుర్గం కాలనీ ఏరియాలలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అన్నారు. ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంట లోపల తల్లికి వచ్చే మొదటి ముర్రుపాలు బిడ్డకి తప్పనిసరిగా తాగించాలన్నారు. బిడ్డకు భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా వ్యాధి నిరోధక టీకా గా బిడ్డను రక్షిస్తుంది. అలాగే బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే బిడ్డకు తాగించాలన్నారు. దీనివలన భవిష్యత్తులో బిడ్డ ఆరోగ్యంగా మంచి తెలివితో ఉంటారు. ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటు పోషకాహారం అలవాటు చేయాలి. తల్లులు బిడ్డలకు పాలివ్వడం వలన తల్లి ఆరోగ్యంగా ఉండడంతో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ ఇతర అనారోగ్యాలు భవిష్యత్తులో రాకుండా కాపాడుకోవచ్చు అని తెలిపారు. తల్లి బిడ్డల మధ్య అనుబంధం ప్రేమానురాగాలు బలపడతాయి. కావున గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉండే కుటుంబాలలో పెద్దవారు కూడా ఈ విషయాలు తెలుసుకుని పుట్టిన వెంటనే బిడ్డకు చక్కెర నీళ్లు తేనే ఇలాంటి పదార్థాలు ఇవ్వకుండా తల్లిపాలు ఇచ్చే విధంగా తయారు కావాలి సమాజంలోని ప్రతి ఒక్కరూ మన బాధ్యతగా అందరికీ ఈ విషయం తెలియజేసి తల్లి బిడ్డ ఆరోగ్యానికి కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వయం సహాయక బృందాల సభ్యులు గ్రామ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వ వైద్యురాలు నుజరాత్ జోహార,బీజేపీ నాయకులు కే సి మద్దిలేటి ఐసిడిఎస్ సూపర్వైజర్లు దేవకృపమ్మ, సుగుణమ్మ, శకుంతల మ్మ, శోభారాణి, పద్మావతి, ఉపాధ్యాయురాలు రేణుక,ఉమా సత్యవతి, విజయశాంతి,మహిళా పోలీసులు ఇందిరమ్మ,అంగన్వాడి కార్యకర్తలు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆగస్టు 6న కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి**
**ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు మిస్ చార్జీలు విడుదల చేయాలి**
**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలి**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం**



**గుంతకల్, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బి.టి పకీరప్ప భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియాజికవర్గ అధ్యక్ష కార్యదర్శిలు వి.వినోద్ ఆర్.వెంకట్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ హాస్టల్లో సమస్యల పరిష్కారం కోసం గుంతకల్ నియోజకవర్గం వ్యాప్తంగా జూలై 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు హాస్టల్లో సందర్శన కార్యక్రమం చేసి అనంతరం ఆగస్టు ఒకటో తేదీ నుంచి రెండో తేదీ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజుల పాటు జీపు జాత కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపారు.. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న కాస్మటిక్ చార్జీలు మిస్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని తెలిపారు. జిల్లాలో కొన్ని శతాబ్దాల కాలం నుంచి ఉంటున్న ప్రభుత్వ హాస్టల్లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి తక్షణమే వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలన్నారు. హాస్టల్లో మరమ్మత్తుల కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని పేర్కొన్నారు అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు అద్దె భవనాల్లో కాకోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంతభవనాలు నిర్మించేందుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ హాస్టల్స్ ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ కామాటి పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించి విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు అదేవిధంగా ఉన్నత చదువులకు దూరం చేసే విధంగా ఉన్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు పాఠశాల జూనియర్ డిగ్రీ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ జూనియర్ కళాశాల కేజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు గుర్తించామని ఆ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఆరవ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఈ ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి లక్ష్మీ ప్రసాద్ ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి శివమణి అఖిల్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రోహిత్,శేక్షావలి రాజేష్, బాలరాజు,అశోక్,పవన్, గుత్తి మండల నాయకులు సునీల్ , నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం మర్రెడ్డి శ్రీనివాసరావుని కలిసిన : జీవీకే





**యు కొత్తపల్లి/పిఠాపురం, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉప్పాడ గ్రామపంచాయతీ సూరడ పేట కి చెందిన ఓసిపిల్లి సత్తిబాబు కుమారుడు రూపేనా ప్రమాదవశాత్తు కాలు విరిగిపోయిన సంగతి మీ అందరికీ తెలిసినదే!!! అతను ఆరోగ్యం నిమిత్తం ఆర్థిక సహాయం కోసం పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావుని. ఉప్పాడ జనసేన పార్టీ నాయకులు గంటా విజయ్ కుమార్ (జీవీకే) కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలు విరిగిన వ్యక్తి నిరుపేద కుటుంబానికి చెందిన వారిని ఇదే విషయాన్ని ఇన్చార్జి దృష్టిలో పెట్టమని ఆయన త్వరలోనే ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించారని వారు తెలిపారు. జనసేన పార్టీ ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని విజయకుమార్ తెలిపారు. ఇదే కాకుండా జనసేన సభ్యత్వాలు కూడా చేశామని ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను తప్పకుండా ఆదుకుంటాం

**ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి, వై.నాగేశ్వరరావు యాదవ్**




**ప్యాపిలి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం ప్యాపిలీ పట్టణం లోని బీసీ కాలనీలో ఇరు కుటుంబాల మధ్యన జరిగిన తగాదాలలో గాయపడిన కుటుంబాలను పరామర్శించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని ఇక్కడ జరిగిన సంఘటనను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి తగు సహాయ సహకారాలు అందిస్తామని, తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారీగా టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ తొప్పెల్ల శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణమూర్తి, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ యాదవ్,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చిన్న పత్రికల అక్రిడిటేషన్ల కార్డులపైహైకోర్టు కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్రికల్లో పనిచేసే వారికి ప్రభుత్వ గుర్తింపు అక్రిడి టేషన్ కార్డుల జారీలో చిన్న పత్రికలను ఎ, బి, సి, డిలుగా విభజించడం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. దీనికి సంబంధించి జీవో 239 షెడ్యూలు-ఇలోని నిబంధలను కొట్టివేసింది. అక్రిడిటేషన్కు సంబంధించి 2016లో జారీచేసిన జీవో లోని నిబంధనలు వివక్షా పూరితంగా ఉన్నాయని, వాటిని కొట్టివేయా లంటూ మహబూబ్నగర్కు చెందిన టి.కృష్ణ మరో ముగ్గురు 2016లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది.పిటిష నర్ తరఫున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల వల్ల చిన్నపత్రిక ల్లో పనిచేసే జిల్లా, నియోజ కవర్గ స్థాయి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ప్రయోజనాలు లభించడం లేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం చిన్న పత్రికలను విభజించ డానికి ప్రభుత్వం సహేతుక కారణాలను పేర్కొనలేదని, ఆ నిబంధనలు చెల్లవని స్పష్టం చేసింది. రెండు నెలల్లో చిన్న పత్రికల జిల్లా, నియోజకవర్గ విలేక రులకు ప్రయోజనం కలిగిం చేలా మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించింది.



తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# కోర్టు విధుల బహిష్కరించిన న్యాయవాదులు






**రాస్తారోకో- స్తంభించిన రాక పోకలు..**

**పత్తికొండ, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసిన పోలీసు అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు, సురేంద్ర కుమార్,కృష్ణయ్య, దామోదర ఆచారి అన్నారు. జిల్లా న్యాయవాదుల సంఘం పిలుపు మేరకు మంగళవారం పత్తికొండ లో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. స్థానిక ప్రధాన రహదారి పై రాస్తా రోకో చేపట్టారు. గంటకు పైగా ఆందోళన చేయడం తో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్ళగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాది సుబ్బారెడ్డి పై నంద్యాల సీఐ రాజారెడ్డి అనుచితంగా ప్రవర్తించడంతో పాటు దాడికి పాల్పడ్డారన్నారు. అలాగే నందికొట్కూరు న్యాయవాది గొల్ల శశిధర్ పై అలంపూర్ పోలీసులు దాడి చేశారన్నారు. వివిధ ప్రజా సమస్యలు, కేసుల గురించి పోలీసు స్టేషన్ కు వెళ్ళే న్యాయవాదుల పట్ల పోలీసు అధికారులు దాడికి పాల్పడటం దారుణం అన్నారు. ఆ పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న సమయం లో ఆర్డీఓ రామలక్ష్మి వాహనం రాగా న్యాయవాదులు రోడ్డు పై బైఠాయించి అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి రాజశేఖర్ నాయుడు, సహాయ కార్యదర్శి వాసుదేవ నాయుడు, న్యాయవాదులు కారప్ప, గోపాల్ రెడ్డి, హెచ్ కే లక్ష్మన్న, సత్యనారాయణ, ఈరన్న,రమేష్ బాబు, నాగేశ్ , నరసింహయ్య, బాలభాష, రవి ప్రకాష్,నాగ లక్ష్మయ్య, ప్రసాద్ బాబు, నారాయణ స్వామి, పంపాపతి, మధుబాబు,శ్రీనివాస రెడ్డి,అరుణ్ కుమార్, వీరేశ్, హరికృష్ణ ,నెట్టేకల్లు, ఇలియాజ్ , నరసింహులు, నాగరాజు, రాణేమ్మ పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానం చేసిన కామినేని పల్లె టీడిపి నాయకులు



**శిరివెళ్ల, ఆగస్టు 06 పీపుల్స్ మోటివేషన్):-**

మండల తాసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బి. పుష్ప కుమారి గారిని కామినేని పల్లె టీడిపి నేతలు మాజీ సర్పంచ్ శిరిగిరీ రాం భూపాల్ రెడ్డి శిరిగిరి కొండా రెడ్డి, శిరిగిరి పావన రెడ్డి, ఆలయ చైర్మన్ నారాయణ రెడ్డి,మాజి వైస్ ప్రెసిడెంట్ లక్క అనిల్ కుమార్ ఇతర టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా మండల తహసిల్దార్ పుష్ప కుమారి గారిని టిడిపి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి రెవెన్యూ, ల్యాండ్, సర్వే, సమస్యలు, మరియు ఇతర సమస్యలతో వచ్చే ప్రజలకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని న్యాయబద్ధమైన విధులకు తాము ఎల్లవేళలా ప్రోత్సహిస్తామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ చలమయ్య,మాజి సర్పంచ్ లక్క ఆనంద రావు, బుంగ శేఖర్, ఇతర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన భారతి

**ప్రభుత్వ లక్ష్యాల సాధన**
**భూ సమస్యల పరిష్కారమే బాధ్యత**



**ప్యాపిలి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల నూతన తహసీల్దార్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో తాసిల్దారుగా విధులు నిర్వహించిన ప్రతాప్ రెడ్డి యాడికి కి బదిలీ కాగా అయన స్థానంలో ప్రభుత్వం భారతి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఈ నేపథ్యంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు అనంతరం విలేకరులుఆమెతో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలు నూరుశాతం సాధించటంతో పాటు మండలంలో ఉన్న భూ సమస్యల పరిష్కారం నా బాధ్యతని నిరంతర పర్యవేక్షణతో లక్ష్యాలు సాధిస్తానని పేర్కొన్నారు ముఖ్యంగా ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ఖరీఫ్ సీజన్‌కు పంటల నమోదు చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి కే శ్రీదేవి**




**చెన్నూరు, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ఖరీఫ్ సీజన్2024 సంవత్సరం సీజన్ గాను పంటల నమోదు ప్రక్రియ చెన్నూరు మండలంలో ప్రారంభించడం జరిగిందని చెన్నూరు మండలం వ్యవసాయ అధికారి. కే శ్రీదేవి తెలిపారు. పంట వేసిన రైతులందరూ ఈ పంట ద్వారా ఆయా పంటలను నమో చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని కొరకు మీ గ్రామం పరిధిలో రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ముందుగా మినుము పంట వేసిన రైతులు పంట 45- 50 రోజుల వయసులో ఉన్నందున త్వరితిగతిన పంట నమోదు చేసుకోగలరని తెలియజేశారు. చెన్నూరు మండలంలో ముళ్ళపల్లి. శివాలపల్లి. రామనపల్లి. రాచనాయపల్లి. దుగ్గినపల్లి. రెవెన్యూ గ్రామాల రైతులు మినుము పంటను నమో చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకోవడం వలన రైతులు పంట నష్టం. పరిహారం. సున్నా వడ్డీ. పంట రుణాలు పొందవచ్చు అన్నారు. కావున రైతులు దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఏఈఓ లను సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్ భారతి



**ప్యాపిలి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి మండలం కు నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన భారతి మంగళవారం రోజు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ని ఎమ్మెల్యేరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పూల గుచ్ఛం అందజేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు..

## కర్నూలు ట్రిపుల్ ఐ.టి కళాశాలలోని సమస్యల పై కేంద్ర విద్యా శాఖ మంత్రి కి వినతిపత్రం ఇచ్చిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**డిల్లీ, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు లోని ట్రిపుల్ ఐ.టి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు..ఢిల్లీలో ని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ తో భేటి అయిన ఎం.పి.. ట్రిపుల్ ఐ.టి కళాశాలలో ఖాళీగా ఉన్న 36 బోధన మరియు బోధనేతర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అలాగే కళాశాలలో నీరు, రోడ్లు, కరెంట్ సమస్యను పరిష్కరించి కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరారు..ట్రిపుల్ ఐ.టి కళాశాల సమస్యల పై సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎం.పి నాగరాజు తెలిపారు.

## కేసి కాలువలోకి మురికి నీరు వదలడం పై అధికారుల చర్యలు



**చెన్నూరు, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

స్థానిక రాజుల కాలనీ నుంచి జాతీయ రహదారి వరకు కేసి ఉపకాలవలోకి ఇరువైపులా ఉన్న నివాసాల యజమానుల చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం నీటిపారుదల శాఖ అధికారితో కలిసి ఇంటి యజమానుదారులనుహెచ్చరించడం జరిగింది. ప్రతి ఇంటికి నీటి సంపులు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు .కేసి ఉపకాలవలో నీళ్లు కలుషితమవుతున్నందున గ్రామాల దిగువ ప్రాంత ప్రజలు, రైతులు ఫిర్యాదు చేయడం వలన స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో ఈ విషయంపై యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు.గత మండల సర్వసభ్య సమావేశంలో దిగువ ప్రాంతం రైతులు, ప్రజలు, ఎమ్మెల్యే చైతన్య రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు .కావున ఈ విషయాలపై చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు.

## యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఆగస్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

టిఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు ప్రారంభించారు. మంగళవారం తాటిపాముల గ్రామంలోని %ఖూా% పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం, ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ కోసం యూటీఎఫ్ సంఘం పాటుపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిమ్మప్ప, శ్రీనివాస్, కురుమన్న, శ్రవణ్ చిన్న స్వామి, నరసింహ, వెంకటేష్ పాల్గొన్నారు.

## స్కూలు బస్సు బోల్తా

హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్): కాటేదాన్ టీఎన్జీవో స్ కాలనీ మణికంఠ హిల్స్ లో ఉన్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ నిలిపి ఉంచాడు. స్కూల్ అయిపోగానే రోజూలానే చిన్నారులు బస్సు ఎక్కారు. బస్సు వంపులోకి మెల్లిగా కదిలి ముందు నిలిపిన కారును, విద్యుత్ స్థంభాలను ఢీ కొని పక్కకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదమే తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులకు ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి వంపుగా ఉన్న ప్రాంతంలో బస్సును నిలిపి ఉంచినందుకు డ్రైవర్?పై స్కూల్ యాజమాన్యం మండిపడింది. డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

బుధవారం । ఆగస్టు । 7 । 2024

06 జనరల్ న్యూస్

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# గోదాముల సంఖ్య పెరిగినా సమస్యలే

### పెరిగిన పంటల దిగుబడితో స్థల సమస్య

**హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రభుత్వం ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణాన్ని చేపట్టింది. గోదాముల సంఖ్యను భారీగా పెంచింది.అయినా పంట ఉత్పత్తులు పెరగడంతో గోదాములు మాత్రం ధాన్యంకు తగ్గట్లుగా సరిపోవడం లేదని తేలింది. ఇటీవల మిల్లర్లు కూడా ఇదే విషయంచెప్పారు. మిల్లుల్లో ధాన్యం మొలకెత్తుతున్న విషయాలను చూస్తున్నాం. ఇంతకాలం మభ్య పెడుతూ వచ్చిన పాలకుల తీరు తెలంగాణ ఏర్పడ్డ తరవాత తెలిసి పోయింది. గతేడాది, మొన్నీమధ్య ధాన్యం కొనుగోళ్లను గ్రామాల వారీగా చేపట్టిన తరవాత ఇంకా గోదాముల కొరత ఏర్పడుతోంది. పలు జిల్లాలో గోదాముల సౌకర్యం లేకపోవడం కారణంగా కందుల కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పక్కన పెట్టి చూపడంతో ప్రైవేట్ వ్యాపారులు ఇదే అదనుగా రైతుల నుంచి తక్కువ ధరలకు కందులు కొనుగోళ్లు చేస్తున్నారు. జిల్లాలో పండే కంది పంటను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా కనీస జాగ్రత్తలు పాటించినట్లైతే ఇప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఉండేవి కావని రైతు నాయకులు అంటున్నారు. అయితే గోదాముల సంఖ్య పెంచినా లెక్కకు మిక్కిలి పంటలు వస్తున్నాయని మార్క్‌ఫెడ్ అధికారులు అంటున్నారు. అయినా రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడి గోదాములు నిండిపోవడంతో రవాణా చేయడానికి అనుమతి ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. గోదాములు నిండిపోవడంతో ఆరుబయటనే నిల్వ చేసుకోవాల్సి వచ్చింది. గోదాముల్లో నిల్వ చేయడంతో ఇక్కడ కొనుగోలు చేసిన పంటల నిల్వకు చోటు కరవైంది. కొనుగోలు చేసిన కందులను నిల్వ చేసుకునే విషయంలో అధికారులకు.. పాలకులకు ముందు చూపులేకుండా పోయింది. రవాణ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా అందుబాటులో ఉన్న సీడబ్ల్యూసీ, ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.

# రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

### ఆదార్ అనుసంధానంతో ప్రయోజనం

**హైదరాబాద్,జనవరి8(పీపుల్స్ మోటివేషన్):**

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.

# నగర తాగునీటికి గోదావరి రెండోదశకు అనుమతి


### రెండోదశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు

**హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను మెరుగుపరిచేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ మంగళవారం జీవో జారీ చేసింది. రెండో దశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులో నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను సైతం నింపనున్నది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా అవుతున్నది. 2030 నాటికి నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందు కోసం గోదావరి నుంచే 30 టీఎంసీల నీటిని వాడుకునే వెసులుబాటు ఉన్నది. 2030 నాటికి హైదరాబాద్ నగర తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 1014 ఎంజీడీలుగా ఉండబోతున్నది. ఫేజ్-1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తున్నది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా.. మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించనున్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వాప్కోస్ కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్‌హౌస్‌లు, సబ్‌స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు. అంతే కాకుండా ఘన్‌పూర్, శామీర్‌పేట వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

# కర్నూలు జిల్లా ఆర్ఐఓపై విచారణ జరపాలి...



### ఆర్ఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ డిమాండ్

**కడప, ఆగష్టు 06 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇంటర్మీడియట్ పరీక్ష సమయంలో ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో దొంగ బిల్లులు పెట్టుకొని లక్షలాది రూపాయలు ప్రభుత్వ సొమ్ము దోచుకున్న ఆర్ఐఓ పై సమగ్ర విచారణ జరపాలని అలాగే విద్యార్థుల నుంచి తీసుకున్న 2000 నుండి 2500 డబ్బును తిరిగి ఇవ్వాలని కడప నగరంలోని జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి కి వినతిపత్రం అందజేసిన ఆర్ఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్. కడప నగర అధ్యక్షుడు కొండేటి హరిబాబు.

# అమెరికాలో బిజీగా సిఎం రేవంత్






### పలు కంపెనీలతో చర్చలు..ఒప్పందాలు
### తెలంగానలో ఆర్సీసియం కంపెనీ కార్యకలాపాలు
### ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

**హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్టాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.



# వైసీపీపాలనలో ఏపీ అప్పులపాలైంది

### ఎపి పునర్నిర్మాణానికి కేందరం చేయూత
### ఆర్థిక బిల్లుపై చర్చలో లావు కృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

వైసీపీపాలనలో ఏపీ అప్పులపాలైందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీ కృష్ణదేవరాయలు విమర్శించారు. అప్పుల భారం రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. మంగళవారం ఆయన ఆర్థిక బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ చేసిన అప్పులను పునర్‌వ్యవస్థీకరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్థిక పరిస్థితిపై వివరాలను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు.'ఏపీలో రెవెన్యూ లోటు, అప్పుల భారం అధికంగా ఉంది. ఏపీపీ పునర్నిర్మాణానికి కేంద్రం చేయూత అందించాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. పార్లమెంటు సభ్యులందరికి ఏపీ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన శ్వేతపత్రాలు ఇవ్వబోతున్నాం. రాష్ట్ర ఖర్చులు రూ.1.64లక్షల కోట్లు ఉండగా, రెవెన్యూ కేవలం రూ.1.45లక్షల కోట్లు మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 19వేల కోట్ల లోటు స్పష్టంగా కనిపిస్తోంది. అప్పు 2019లో రూ. 3.75 లక్షల కోట్లు ఉంటే... అది 2024కి రూ. 9.74 లక్షల కోట్లకు చేరింది. గత ఐదేళ్ళలో13.5 శాతం నుంచి 10.5 శాతానికి వృద్ధి రేటు పడిపోయింది. వ్యవసాయ రంగం 16 శాతం నుంచి 10 శాతానికి దిగజారింది. మూలధన పెట్టుబడి వ్యయం 2014 నుంచి 2019 మధ్య రూ.60 వేల కోట్లు ఉండగా, గత ఐదేళ్లలో అది రూ.24 వేల కోట్లకు పరిమితమైంది. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. వృద్ధి రేటు దిగజారిపోయింది. వైసీపీ ప్రభుత్వం విచ్చలవిడి అప్పుల కారణంగా... రాష్ట్ర తలసరి అప్పు రెట్టింపు అయ్యింది. రాష్ట్రంలో ఒక్కొక్కరిపై తలసరి అప్పు రూ. 74 వేల నుంచి రూ. 1.44 లక్షలకు చేరింది. ద్రవ్యోల్బణం 4.5 శాతం నుంచి 6 శాతాన్ని మించి పోయింది. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ఆర్థిక శాఖ ఏపీపై ప్రత్యేక దృష్టి సారించాలి. మిగిలిన రాష్ట్రాలతో ఆర్థిక వృద్ధి సాధించేందుకు సాయపడాలి. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం. దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్‌పై పన్ను విధించే విషయంలో కేంద్రం పునరాలోచించాలి. ఆరోగ్య, బీమా పాలసీలపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని పూర్తిగా తీసివేయాలి. టెక్స్టైల్ రంగాన్ని ఆదుకునేందుకు పత్తి దిగుమతులపై సుంకాలు తగ్గించాలి.ఆర్థిక రంగం నుంచి గతంలో చెల్లించాల్సిన (రెట్రోస్పెక్టివ్) పన్నుల విధానాన్ని శాశ్వతంగా ఎత్తివేయాలి. ఇతర సభ్యులు చెబుతున్నట్లు ఏపీకి ప్రత్యేకంగా నిధులు ఏమీ ఇవ్వడం లేదు. ఈశాన్య, తూర్పు రాష్ట్రాలకు కలిపి అమలు చేసే... పూర్వోదయ పథకానికి రూ.62 వేల కోట్లు కేటాయించారు. కోస్తా విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో నిధులు ఎక్కువగా ఆయా జిల్లాలకు కేటాయిస్తారు' అని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

బుధవారం । ఆగస్టు । 7 । 2024



# ప్రతిపక్షనేతగా కూడా.. జగన్ అనర్హుడు

**ప్రజలే అలా తీర్పు ఇచ్చినా బుద్ధి మారలేదు**
**ప్రతిపక్ష హోదా, భారీగా భద్రత కావాలనుకోవడం తగదు**
**గతంలో కాల్వలను కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం**
**నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు**
**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**అమరావతి,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**

జలవనరుల శాఖపై సిఎం చంద్రబాబు నాయుడు సమీక్షించారు. నీటి వనరుల వినియోగం,ప్రాజెక్టుల తీరుపై సమీక్షించారు. ఇందులో మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు జి. సాయిప్రసాద్, ఎవి రాజమౌళి, ఎం. వెంకటేశ్వరరావు, సిఇలు, ఎస్ఇలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా కూడా ఉండటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అర్హత లేదని ప్రజలు ప్రజా తీర్పు ఇచ్చారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తుచేశారు. అయినా ప్రతిపక్ష హోదా కావాలని, భారీగా భద్రత కావాలని కోరుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదన్నారు. ఇప్పటికి జగన్ పద్ధతిలో మార్పు రావడం లేదని మంత్రి నిమ్మల విమర్శించారు. ఆఫ్ఘనిస్తాన్, అమెరికాను బెదిరించినట్లు ప్రభుత్వాన్ని జగన్, వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ సింహం అని ఆ పార్టీ నేతలు అన్నారని... వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఒక విషసర్పం ఇద్దరు క్రూరమైన ప్రవృత్తి గలవారని ఆక్షేపించారు. సకల శాఖ మంత్రిగా సజ్జల వైసీపీ ప్రభుత్వంలో పని చేశారని గుర్తుచేశారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ఆయన పద్ధతిపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పరామర్శల పేరుతో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు ఆయనకు లేదని అన్నారు. ఆస సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యంలను ఎలా చంపారో అందరికీ తెలుసునని చెప్పారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం దగ్గర అభివృద్ధికి సరిపడినంతా నిధులు లేకపోయినా ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి లోకేష్ తన శాఖలో మంచిపేరు సంపాదించారని తెలిపారు. అందుకే ఆయనపై అక్కసుతో మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో రిజర్వాయర్‌లు అన్నీ జలకళను సంతరించుకున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. జూలై నుంచే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. రాయల సీమకు తాగు, సాగు నీరు పుష్కలంగా అందిస్తున్నామని అన్నారు. నాగార్జున సాగర్ పరిధిలో సురక్షితమైన తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ వద్ద జలకళ సంతరించుకుందని వివరించారు. వరద నీరు సముద్రంలోకి వెళ్లకుండా ట్యాంక్‌లు నింపుకోవాలని సూచించారు. కొన్ని కాల్వల్లో వృక్షాలు నిండి ఉన్నాయని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్‌లు ఆయకట్టు ఆఖరి ఎకరం వరకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖను జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లు మూత వేశారని ఆరోపించారు. ఐదేళ్లలో ఇరిగేషన్ అధికారులు తమ పనులే మర్చిపోయిన పరిస్థితి ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. నీటి విడుదల విషయంలో కృష్ణా బోర్డు ఎస్ఈ నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గతంలో పట్టిసీమ, కృష్ణా, బ్యారేజ్ వద్ద నీటిను రెండు కెనాళ్ల ద్వారా పంపమని, అయితే ఇప్పుడు అలా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, రైతులు వద్ద ఫీడ్ బ్యాక్ వచ్చిందని చెప్పారు. ఎంత నీరు విడుదల చేస్తున్నారని అడిగితే లేని పోని సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. నిన్న గట్టిగా అధికారులను ప్రశ్నిస్తే 11 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే వదిలామని చెప్పారని అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌లో ఉన్న నీటిని ఉపయోగించలేదని పై నుంచి విడుదల చేయలేదని అన్నారు. ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నామని, ఎస్ఈ ప్రసాద్ బాబును ఈఎన్సీకి సరెండర్ చేయాలని అదేశించామని అన్నారు. నిర్లక్ష్యంతో ఉన్నఅధికారులను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ శాఖకు అనుగుణంగా అధికారులు పని చేయాల్సి ఉందని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. డిపార్ట్‌మెంట్ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు తమకు సలహాలు, సూచనలు ఇస్తున్నారని అన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని చూస్తున్నామని, అయితే కొన్ని చోట్లా గండ్లు పడుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. వర్షాలు బాగా పడడంతో రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులు నిండుతున్నాయని రామానాయుడు అన్నారు. ఎన్నడూ లేనంతగా అన్ని ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటి మట్టాలు ఉన్నాయని తెలిపారు. రాయలసీమకు సాగు, తాగు నీరు అందిస్తున్నాం. ముందుగా రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపుతున్నాం. జగన్ ఐదేళ్ల కాలంలో కాల్వల్లో పూడికలు కూడా తీయలేదు. కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. జగన్ ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు పనిలేకుండా పోయిందని విమర్శించారు. ఈస్ట్, వెస్ట్ కెనాల్ ఎస్ఈ ప్రసాద్‌బాబుపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. నీటి విడుదలలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఈ బదిలీకి మంత్రి ఆదేశించారు.

## నియంతలకు కాలం చెల్లక తప్పదు

**అవినీతి, అక్రమార్కులను ప్రజలు సహించరు**
**సిపిఐ జాతీయకార్యదర్శి నారాయణ**

**భద్రాద్రికొత్తగూడెం,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్):**



రాజకీయాల్లో గర్వం, అవినీతి, నియంతృత్వం ఉన్నవాళ్లు ఎప్పటికీ బాగుపడరని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. చుంచుపల్లి మండలంలో రజబ్ అలీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు పట్టిన గతే సీఎం రేవంత్ రెడ్డి కి పట్టనుందా అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షం లేకుండా చేద్దామనుకున్న కేసీఆర్, జగన్ లకు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టనుందన్నారు. చంద్రబాబు, కేసీఆర్, జగన్ , రేవంత్ రెడ్డి అందరూ కూడా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్ లో ప్రతిపక్షం లేకుండా చేసిన ప్రధానమంత్రి షేక్? హసీనాను ప్రజలు దేశం నుంచి తరిమికొట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షం అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన జగన్ ను ఏపీ ప్రజలు పక్కన పెట్టారన్నారు. అధికార మదంతో వ్యవహరించిన కేసీఆర్ నూ పక్కన పెట్టారని ఆయన చెప్పారు. రౌడీలు చట్టసభల్లో వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో కాకుల మధ్య కోకిల లా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతున్నారని ప్రశంసించారు. కార్పొరేట్ వ్యవస్థకు మోడీ లబ్ధి చేకూరుస్తున్నాడని, రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని ఆయన మండిపడ్డారు. మోడీ అన్ని ప్రతిపక్షాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ బలహీన పడిందన్నారు. చంద్రబాబు, నితీశ్? కుమార్‌ల సహకారంతో బ్లాక్ రాజకీయాలతో మూడోసారి పీఎం అయ్యాడని ఆయన విమర్శించారు.

## అలంపూర్ ఎమ్మెల్యే విజయుడికి అవమానం

**అధికారుల తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్) :**



అలంపూర్ ఎమ్మెల్యే విజయుడితో ప్రభుత్వ అధికారులు వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో ప్రతినిధులకు ప్రతిరోజూ అవమానాలేనా? అంటూ ప్రశించారు. ఎమ్మెల్యే విజయుడుతో గద్వాల జిల్లా యంత్రాంగం వ్యవహరించిన అనుచిత తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. ప్రజల చేతిలో తిరస్కరించినబడిన కాంగ్రెస్ నాయకులను అధికారిక సమావేశాలు, కార్యక్రమాలకు ఎందుకు ఆహ్వానిస్తున్నారో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అవమానించేందుకు ఈ ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాలను ఏమైనా మార్చిందా? అంటూ ప్రశ్నించారు.అయితే, రాజోలి మండలంలోని తుమ్మిళ్ల లిఫ్ట్ మోటార్లను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే విజయుడు స్విచ్ఛాన్ చేసి నీటిని విడుదల చేశారు. పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఆర్డీఎస్ కాలువ వద్దకు చేరుకున్నారు. మోటార్లు ఆన్‌చేసి మూడుగంటలైనా నీరు రాలేదు. అయితే, తుమ్మిళ్ల నుంచి విజయుడు వెళ్లి కొద్దిసేపటికే కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కార్యకర్తలతో కలిసి పంప్‌లను ఆఫ్ చేశారు. దీంతో ఆర్డీఎస్ కాలువకు నీరు నిలిచిందని తెలుసుకున్న విజయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురవక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. రైతుల సమస్యలను గుర్తించి సాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రైతులతో కలిసి తుమ్మిళ్లకు లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు వద్దకు చేరుకున్న ఆయన రోడ్డుపై భైఠాయించారు. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేసి వాహనాల్లో

## ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

**డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత**

**న్యూఢిల్లీ,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్) :**

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరుకాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయుదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షీట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్ షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్ షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళైనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి- 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్- 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జూలై- 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు-05) వాయిదా వేశారు. నిన్న విచారణకు కవిత తరుపు న్యాయవాదులు హాజరు కాలేదు. ఇవాళ డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత ఉపసంహరించుకున్నారు.

## అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి



వరంగల్,ఆగస్ట్6(పీపుల్స్ మోటివేషన్): నగరంలో జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవి, దేవాదాయ,పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం హన్మకొండ రోడ్ల భవసనాల శాఖ అతిథి గృహంలో నగరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నగర పర్యటనలో ఆదేశించిన అభివృద్ధి పనులు, జిడబ్ల్యూ ఎంసీ, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా పలు పథకాల క్రింద చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే లతో కలసి అధికారులతో సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. జిడబ్ల్యు ఎం సి ద్వారా సాధారణ నిధులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, స్మార్ట్ సిటీ మిషన్ కింద 15వ ఫైనాన్స్ తదితర పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. కొనసాగుతున్న పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని ఇంకను పనులను టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. స్మార్ట్ సిటీ కింద భద్రకాళి బండ్ వడ్డేపల్లి అభివృద్ధి పనులను, నియోజకవర్గానికి ఒకటి చెప్పున 4 స్టేడియాల ఏర్పాటు, రంగ సముద్రం బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలన్నారు.కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులపై మంత్రి సమీక్షిస్తూ వరంగల్ ఆర్టీవో ఆఫీస్ ఖమ్మం రోడ్డు నుండి ఆరేపల్లి వరకు 13 కిలోమీటర్ల ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని దీనికి సంబంధించిన భూ సేకరణ త్వరితంగా చేపట్టి ఐ ఆర్ ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. రూ వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు , అదేవిధంగా కొనసాగుతున్న భద్రకాళి మాడా విధుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు కాళోజి కళాక్షేత్రం పనులు దాదాపు 90% పూర్తయినాయని మిగిలిన పనులు పూర్తి చేసి సెప్టెంబర్ 9న కాళోజీ నారాయణ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చే ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు అటవీ శాఖ ద్వారా రూ 11.69 హరిత నిధులు మంజూరు చేశామని, అందులో వరంగల్ , హన్మకొండ జిల్లాలకు రూ 5.6 కోట్లు, ములుగు జిల్లాకు రూ 6 కోట్లు సమ్మక్క జాతర కు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్వచదనం పచ్చదనం చివరి రోజు ఆగస్టు 9 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలు, విద్యా సంస్థల భాగస్వాములను చేసి అవెన్యూ ప్లాంటేషన్ చేసేలా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత జూన్ మాసంలో వరంగల్ పర్యావరణ సందర్భంగా ఆదేశించిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూ నిర్వాసితులకు టౌన్షిప్ లో సదుపాయాలతో ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ భూసేకరణ తదితర పనులపై సమీక్షించి వేగంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యులు జిల్లాకు పర్యటిస్తున్న సందర్భంగా వీలైనంత అభివృద్ధి కార్యక్రమాలను మంజూరుకు చేసుకొనుటకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఇట్టి సమావేశం లో అదనపు కలెక్టర్లు అశ్వినీ తానాజీ వాఖడే, బల్దియా ఎస్ ఈ లు ప్రవీణ్ చంద్ర,రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్,సిటీ ప్లానర్ వెంకన్న శైలజ, హన్మకొండ, ఆర్డీవోలు రమేష్, కుడా పిఓ అజిత్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు. తదితరులు

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation





# పవన్‌కల్యాణ్, రవితేజతో మల్టీస్టారర్

**మనసులో మాట బయటపెట్టిన హరీష్ శంకర్**

సాధారణ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తన టేకింగ్‌తో ప్రేక్షకులను అలరించే దర్శకుడు హరీశ్ శంకర్. రవితేజ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్' .భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ శంకర్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మల్టీస్టారర్ తీయాల్సి వస్తే ఎవరితో తీస్తారని అడగ్గా, పవన్‌కల్యాణ్, రవితేజతో చేస్తానని అన్నారు. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరు తెరపై కనిపించినా మాస్ ప్రేక్షకులు విజిల్స్ హోరెత్తిస్తారు. అలాంటిది ఇద్దరు హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే, పూనకాలతో ఊగిపోవడం ఖాయం. ఈ విషయం సామాజిక మాధ్యమాల వేదికగానూ ట్రెండ్ అవుతుండటంతో ఓ ట్వీట్‌కు కూడా హరీశ్ రిప్లై ఇచ్చారు. 'చాలా మంది చాలాసార్లు అడిగారు. అది కార్యరూపం దాల్చాలని ఆశిద్దాం' అన్నారు. అలాగే, మహేశ్‌బాబుతోనూ ఒక సినిమా చేయాలని ఉందని అన్నారు. అది తన చిరకాల కోరిక అని అభిప్రాయపడ్డారు. అలాగే, కొన్ని సందర్భాల్లో దర్శకుడిగా తాను ఫెయిల్ అయి ఉండవచ్చు. కానీ, తన సినిమాల విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదని హరీశ్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే, హిందీలో విజయవంతమైన 'రైడ్'కు రీమేక్‌గా దీన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. రవితేజ నటన, హరీశ్ శంకర్ టేకింగ్‌తో పాటు, భాగ్యశ్రీ బోర్సే అందాలు సినిమాపై అంచాలను పెంచాయి. తొలి సినిమాతోనే సామాజిక మాధ్యమాల వేదికగా యువ హృదయాలను భాగ్యశ్రీ కొల్లగొడుతోంది.




## బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు

స్టార్ హీరో బాలకృష్ణకు ఉన్న ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఆయన సినిమాల గురించి ఏ అప్‌డేట్స్ వచ్చినా అవి క్షణాల్లో వైరల్‌గా మారతాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆయన సినిమాలకు సంబంధించిన కొన్ని వార్తలు తెగ షేర్ అవుతున్నాయి. బాలకృష్ణ -బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా (ఎన్‌బికె109) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇందులో బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు తెలుస్తోంది. ఊర్వశీ రౌతేలా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కీలకపాత్రల్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే బాలయ్య సరసన ప్రగ్యాలను తెరపై రెండోసారి చూడొచ్చని అభిమానులు అనుకుంటున్నారు. ఇందులో బాబీదేవోల్ విలన్‌గా కనిపించ నున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్. ఈ ఏడాది సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న చిత్రాల్లో ఫహద్ ఫాజిల్ నటించిన 'ఆవేశం' ఒకటి. జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంది. కేవలం రూ.30 కోట్లతో నిర్మించిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ ప్రపంచవ్యాప్తంగా రూ.150కోట్లు వసూలుచేసింది. ఇప్పుడీ చిత్రాన్ని బాలకృష్ణ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా హక్కులను కూడా టాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది.

## మెగా ఫ్యామిలీ జోరు మీదుంది: నీహారిక

ఈ ఏడాది మెగా కుటుంబానికి అద్భుతంగా ఉందని మెగా డాటర్ నిహారిక కొణిదెల అన్నారు. ఆమె నిర్మాతగా వ్యవహరించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' కొత్త నటులతో దర్శకుడు యదువంశీ తెరకెక్కించారు. ఆగస్టు 9న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేదికపై నిహారిక మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సంవత్సరం మా కుటుంబానికి అద్భుతంగా ఉంది. మా చరణ్ అన్న సినిమా ఆస్కార్స్‌కు వెళ్లింది. మా పెదనాన్నకు (చిరంజీవి) పద్మవిభూషణ్ వచ్చింది. మా బాబాయి (పవన్ కల్యాణ్) డిప్యూటీ సీఎం అయ్యారు. అలాగే నేను కూడా నిర్మాతగా నా ఫస్ట్ సినిమాతో వస్తున్నాను. ఇలానే మీ అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మా అన్నయ్య వరుణ్‌తేజ్ నాకెప్పుడు సపోర్ట్ చేస్తూ నా వెంటే ఉంటాడు. ప్రపంచంలో అందరూ బాగుండాలని కోరుకునే మా బావ సాయిధరమ్ తేజ్ ఈ వేదికపై ఉండడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రం తర్వాత దర్శకుడు వంశీ పేరు ఇండస్ట్రీలో గట్టిగా వినిపిస్తుంది. ప్రేక్షకులకు పరిచయం ఉన్న నటీనటులను పెట్టాలి అని అనుకున్నా. కొత్తవారితో చేద్దామని వంశీ అన్నారు. కానీ, ఇప్పుడు 15 మంది టాలెంట్ ఉన్న కొత్త యాక్టర్స్‌ను ఇండస్ట్రీకి ఇచ్చాననే తృప్తిని మీరు నాకు ఇచ్చారు. సాయి కుమార్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఆగస్టు 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ ఏడాది సక్సెస్‌లాగే సినిమాను కూడా హిట్ చేయాలని కోరుతున్నా. మీ అందరికీ నచ్చుతుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. ఇది అతి విశ్వాసం కాదు' అని అన్నారు.




## ఎన్టీఆర్..ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమల్లె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ప్రశాంత్ నీల్ సలార్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడని తెలిసిందే. ప్రస్తుతానికి ఈ ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ సీక్వెల్ సలార్ 2పై ఫోకస్ పెట్టాడని ఇన్‌సైడ్ టాక్ నడుస్తోంది. తారక్ కూడా దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఈ రెండు సినిమాల షూటింగ్‌పై క్లారిటీ వచ్చిన తర్వాత ఎన్టీఆర్ 31 రెగ్యులర్ షూటింగ్ షెడ్యూల్ పై స్పష్టత రానుందని తెలుస్తోంది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com